(గత సంచిక తరువాయి)

"భరద్వాజ్! టి.ఎ.బి.ఎఫ్. అంటే ఏమిటి?" కుతూహలంగా అడిగాడు.

"ఎందుకలా అడుగుతున్నారు?" ఆశ్చర్యంగా అన్నాడు.

"ఆ అమ్మాయి ఆ కోర్సు చదివిందట" క్యాజువల్‌గా అన్నాడు వంశీ.

"ఆ కోర్సు చదవడం ఏమిటి?" అంటూ ఫక్కుమన్నాడు భరద్వాజ. "టెన్త్ అప్పియర్డ్ బట్ ఫెయిల్డ్ అని టెన్త్ తప్పిన పిల్లలు ఈ పల్లెటూళ్లో అలా అంటారు."

బిత్తరపోయాడు వంశీ. "అయితే ఆ అమ్మాయి టెన్త్ తప్పిందా?" నిన్నటి పిల్లని చూపించి అడిగాడు వంశీ.

"కాదు..." ఇంకా ఏదో అనబోయేంత లో, భరద్వాజని ఎవరో పిలిచారు.

"ఇప్పుడే వస్తా"నంటూ అతను లేచి వెళ్లగానే, వంశీ కూడా బయటకి వచ్చాడు.

బయట కొంచెం దూరంలో ఆ అమ్మాయి సెల్ ఫోన్‌లో మాట్లాడుతోంది.

"ఈ పల్లెటూళ్లో కూడా చాలా మందిది ఎఫ్., టి.టి.పి." కళ్లలో మొదలైన చిరునవ్వు, బుగ్గల పైకి పాకి పెదాలపై పరచుకుంది.

"మిస్! నాకు నిజమైన ఇన్ఫర్మేషన్ కావాలి."

"ఎందుకండి?"

"మిమ్మల్ని పెళ్లిచేసుకుందుకు."

"నేను చేసుకోవద్దాండీ?"

"ప్లీజ్! నిజం చెప్పండి."

ఇంతలో భరద్వాజ వచ్చాడు, "ఏమిటి నీహారిక మిమ్మల్నేదో అల్లరి పట్టిస్తున్న ట్టుంది" అంటూ.

"భరద్వాజ్! ఈ అమ్మాయి మీకేమవుతుంది? ఏం చదివింది?"

"మా బాబయ్య కూతురు. ఫాషన్ టెక్నాలజీలో డిప్లొమా చేసింది. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీములో ఫ్రెండ్స్‌తో కలిసి ఏదో చిన్న సంస్థ మొదలుపెట్టింది. ఏం? ఎందుకివన్నీ అడుగుతున్నారు?" ఆశ్చర్యంగా అన్నాడు భరద్వాజ్.

"ఆవిడకి అభ్యంతరం లేకపోతే మేరేజ్ బాగా కలిసిపోవాలని...."

"నిజమే! మీ బిజినెస్ పెంచుకోవాలని..." అర్థోక్తిలో ఆగాడు వంశీ.

"అందులో బయటివాళ్లెవరూ లేరు. మా కజిన్స్ ద్వారా బయటి కాలేజీ పిల్లలకి మా ఉత్పత్తి పరిచయం చెయ్యాలని, అం దులో తప్పేం లేదు!" విసురుగా అంది.

"అఫ్‌కోర్స్! మీకు ఉక్రోషం ఎక్కువేననుకుంటాను" వంశీ నవ్వుతూ అన్నాడు.

భరద్వాజ వింతగా చూస్తున్నాడు, పెళ్లి మాటలు ఇలా కూడా ఉంటాయా అన్నట్టు.

"మరి రెండో కారణం ఏమిటో సెలవియ్యండి" వెక్కిరింపుగా అంది.

"తమరు మరీ నాజూగ్గా పదహారు -పదిహేడేళ్ల అమ్మాయిలా కనబడితే నా కంటే చాలా చిన్నేమోనని సందేహించి.."

నీహారిక కళ్లు అందరాడపిల్లల్లాగే సిగ్గుతో వాలిపోయాయి.

# మధూదయంలో మంచి ముహూర్తం..

## శ్రీమతి మహీధర

హై స్టాండర్డ్ లివింగ్. చదువున్నా లేకపోయినా, అన్ని సౌకర్యాలూ" అనుకుంటూ నాలుగడుగులు ముందుకేసేడు.

"ప్రతిమా! మనం డిజైన్ చేసిన డ్రెస్ ఇక్కడి కాలేజీ అమ్మాయిలకి బాగా నచ్చింది. కొరియర్‌లో ఇంకో పది డ్రెస్సులు పంపు. వీళ్లందరూ మంచి రంగున్న వాళ్లు..." టకటకా ఇంగ్లీషులో చెబుతోంది.

"మిడిల్ క్లాసు పీపుల్ గదా! అదే రేంజ్‌లో వుండే మెటీరియల్ పంపు. పెద్ద ప్రాఫిట్ అందించకుండా సేల్ చూద్దాం. మనకి కాన్వాస్ అయినట్టు ఉంటుంది. వాళ్లకి మన ప్రాడక్టుపై నమ్మకం కలుగుతుంది. ఇంకొక రెండు-మూడు వెరైటీలు కూడా పంపు. నేనింకో నాలుగు రోజులుంటానిక్కడ. బై!" సెల్ కట్టేసింది.

వంశీ ఆశ్చర్యంగా చూస్తున్నాడు. అప్రయత్నంగా రెండు అడుగులు ముందుకేశాడు. "హలో మిస్..." సందిగ్ధం గా అన్నాడు.

"ఆయ్! ఏమిటండీ?" మళ్లీ గోదావరి యాస. కళ్లలో కొంటెతనం.

"మీరు... మీరేం చదువుకున్నారు? ఏం చేస్తారు?" ఆత్రంగా అడిగాడు. ఆ క్షణాన అతను, తన హోదాను మరిచిపోయాడు.

"ఏం చదువుకున్నామండి. టి.ఎ.బి. చేసుకుందామని."

నీహారిక మెల్లగా అక్కణ్నుంచి జారుకోబోయింది.

భరద్వాజ ఆ అమ్మాయి చెవి పట్టుకున్నాడు "ఆ"గంటూ.

"వదిలేయ్ అన్నయ్యా!" అంది చిన్నగా. కాని భరద్వాజ ఆ అమ్మాయిని వదలలేదు.

"కానీ మీ పేరెంట్స్..." సందిగ్ధంగా అడిగాడు.

వంశీ నవ్వి, "ఇవిన్నీ చూసినప్పటి నుండి నాకంటే ముఖ్యంగా మా అమ్మే ఆరాటపడిపోతోంది" అన్నాడు.

నీహారిక ఉక్రోషంగా అంది. "తమరికి ఆరాటం లేనప్పుడు పెళ్లి మాటలెందుకు? నేను మీ అమ్మగారిని పెళ్లి చేసుకోనక్కర్లేదుగా!"

"అఫ్‌కోర్స్.. నా మనసులో ఆ ఆలోచన రాకపోవడానికి రెండు కారణాలున్నాయి. మొదటిది, మీరు చదువుకున్న అమ్మా యిలా కాకుండా పల్లెటూరి అమ్మాయిలా నటించడం వల్ల..."

"నేనేం నటించలేదు. జస్ట్ ఫర్ ఛేంజ్. రొటీన్ లైఫ్‌కి విసుగెత్తి ఇక్కడ పిల్లలతో ఎంత చదివినా, ఎంత సంపాదిస్తున్నా, తన అందాన్ని పొగిడిన అబ్బాయికి సరెండరైపోతా రాడపిల్లలం దరూ. వంశీ తనలో తను నవ్వుకున్నాడు.

"నేనేమీ టీనేజ్‌లో లేను. ఆకర్షణలూ, భ్రమలూ అనే స్టేజ్‌లో లేను. కాని నా కంటూ, కొన్ని ఐడియాస్ ఉన్నాయి. ఎంటర్‌ప్రైజింగ్ మూడ్ ఉండి, యాక్టివ్‌గా ఉండే అమ్మాయిని చేసుకోవాలనుకున్నాను. పెద్దవాళ్లు చూసినా మనం మాట్లాడుకున్నా, ఓ.కే. అనుకుంటాం. కొంచెం రివర్సయింది. మీరిష్టపడితే మనం మాట్లాడుకుని పెద్దల దగ్గరకెళదాం."

నిన్నట్నుంచీ ముద్దపప్పులా, రిజర్వ్‌డ్‌గా ఉన్న వంశీ ఫాస్ట్‌గా మూవ్ అవుతుంటే, ఏం చెప్పాలో తెలియక నీహారిక మౌనంగా ఉండిపోయింది.

"ఓ.కే. తొందరేం లేదు. మీరు ఆలోచించుకుని చెప్పండి. అయితే నేనొక ఐదారేళ్లకంటే అమెరికాలో ఉండను. అదీ కాక పోతే మాగ్జిమమ్ పదేళ్లు. మీరు ఆ విష యం కూడా ఆలోచించుకోండి. అమెరికా అబ్బాయని ఆశపడకుండా..." రెండు చేతులూ జేబుల్లో పెట్టుకుని చెబుతున్న వంశీ, ఆమె కళ్లకి మాస్లీగా కనబడ్డాడు.

ఒక్క క్షణం ఆగింది. "ఈ క్షణాన్నే నిర్ణయం తీసుకునే విషయం కాదు. నేను రేపు ఏ విషయం ఉదయం పది గంటలకు చెప్తాను. ఈ లోపు మీరు కూడా మీ పేరెంట్స్‌తో మాట్లాడండి. ఏ కారణం చేతనైనా వాళ్ల కిష్టం లేకపోతే భరద్వాజ అన్నయ్యతో చెప్పండి, చాలు. మనం మళ్లీ కలుసుకోనవసరం లేదు. వస్తాను." నీహారిక్ వెళ్లిపోయింది.

"భరద్వాజ్! వీళ్ల పేరెంట్స్ ఎక్కడుంటారు?"

"పిన్నీ, బాబయ్య కూడా పెళ్లికొస్తారు. నేను వాళ్లతో మాట్లాడతాను. మీరు మీ పేరంట్స్‌తో మాట్లాడండి. ఈ పెళ్లి కుదిరితే నాకూ హేపీనే!" ఫ్రెండ్లీగా వంశీ చెయ్యి నొక్కాడు.

"థాంక్యూ!"

000

నీహారిక పేరెంట్స్‌తో భరద్వాజ మాట్లాడేడు. వాళ్లు సంతోషంగా కల్యాణీ, భాస్కర్రావులతో మాట్లాడి తమ ఇష్టాన్ని తెలియజేశారు. కొడుకే ఈ ప్రపోజల్ చేసాడని విని, కల్యాణి ఆశ్చర్యపోయినా, సంతోషించింది.

వంశీ, నీహారిక అభిప్రాయాన్ని ఆమె నోటి వింటే వినాలనుకోవడం వలన మామిడితోటలో కలుసుకోవడానికి భరద్వాజ ఏర్పాటు చేశాడు.

"చెప్పండి నీహారికా! నా పేరెంట్స్‌కీ, నాకూ ఇష్టమే. మీ పేరెంట్స్‌కి ఇష్టమేనని అమ్మ చెప్పింది. ఇంక మీ చదువు, చేస్తున్న బిజినెస్, మీ అభిరుచులు, అన్నీ భరద్వాజ చెప్పాడు. ఇంక కావాల్సింది మీ ఇష్టమే."

నీహారిక మెల్లిగా తలెత్తి చూసింది. వంశీ తననే సూటిగా చూస్తుండడంతో చూపులు వాల్చేసుకుంది.

"నేను మీ అంత అందంగా ఉండను మరి. ఆలోచించుకోండి" సున్నితంగా అన్నాడు.

"ఛ! నా ఆలోచన అది కాదు. మీకేం?" అంది.

"మరి...?"

"నాదొక కోరిక. దానికి మీరు మనస్ఫూర్తిగా అంగీకరిస్తే నాకూ ఇష్టమే."

"ఏమిటది?" ఆత్రంగా అడిగాడు.

ఏం లేదు? ఇంత పల్లెటూళ్లో ఉండి కూడా మా పేరెంట్స్ మమ్మల్ని హాస్టల్స్‌లో ఉంచి, ఎంతో ఖర్చు పెట్టి మమ్మల్నీ, మా భవిష్యత్తును తీర్చిదిద్దారు. అన్నట్టు మీకు తెలియదనుకుంటాను. నాకో చెల్లెలు ఉంది. మేమిద్దరం అక్కచెల్లెళ్లం. అన్నదమ్ములు లేరు. నా తల్లిదండ్రులకు అవసరంలో ఆదుకునే కొడుకుల్లేరు. వాళ్లెప్పుడూ ఆ తేడా చూపించలేదు. కనుక కొడుకులైనా, కూతుళ్లమైనా మేమే. మీరు కూడా వాళ్లని అలా అభిమానించి ఆదరించగలను అంటే..." ఆగిపోయింది.

వంశీ కళ్లలో నవ్వు కదలాడింది. ముఖంలో ఏ భావమూ వ్యక్తం కాకుండా జాగ్రత్త పడుతూ, "లేకపోతే...?" అన్నాడు.

అతని కళ్లలోకి చూడని నీహారిక, "అలాంటి వ్యక్తిని నేనంగీకరించను" అంది.

వంశీ గట్టిగా నవ్వాడు. చొరవగా ఆ అమ్మాయి తలపై చేత్తో తట్టాడు. "ఇదా మీ సంకోచం? చూడండి. నా సంస్కృతి వేళ్లు ఈ నేలపై ఉన్నాయి. నేను ఎందుకు వద్దామనుకుంటున్నానుకున్నారు, తిరిగి ఇండియాకి? నేనూ అందుకే. మా తల్లిదండ్రులకు నేనొక్కణ్నే సంతానం.



వాళ్లకి ఇష్టం లేకపోయినా, నా భవిష్యత్తు చెడగొట్టకూడదని అమెరికా పంపారు. మాకు ఆర్థికంగా ఎలాంటి లోటూ లేదు. మీరూ, నేనూ ఇద్దరికీ అండగా ఉందాం, అవసరమైనప్పుడు. నా తల్లిదండ్రులెంతో, మీ తల్లిదండ్రులూ నాకంతే. ఇదో పెద్ద బాధ్యతని నేను అనుకోవటం లేదు. ఓ.కే.నా? ఇంకా సందేహాలు వున్నాయా?"

"ఊహుఁ!" అంది నీహారిక, తల వంచుకుని.

"అమ్మయ్య... ఇంక అభ్యంతరం చెప్పకూడదు." అన్నాడు, ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

నీహారిక కళ్లెత్తకుండానే బుద్ధిగా తలూపింది.

"మీకు అల్లరి చెయ్యడమే కాదు. బుద్ధిగా ఉండడం కూడా తెలుసా?"

"ఊ!" చురుగ్గా కళ్లెత్తింది.

"కళ్లెత్తితే సాలు కనకాభిసేకాలు..." మనసులోనే మెదిలింది. చటుక్కున దగ్గరకి జరిగి కళ్ల మీద ముద్దు పెట్టుకున్నాడు.

"వీరయ్యా! గంగా బొండాలు మూడు కొట్టి పాక దగ్గరకి తీసుకురా..." భరద్వాజ గొంతు గట్టిగా వినబడుతోంది.

వంశీకి కొద్దిగా దూరంగా జరిగింది నీహారిక. వస్తూనే భరద్వాజ ఏమైందన్నట్టు కళ్లెగరేశాడు.

బొటనవేలు ఎత్తి చూపి, "కంగ్రాట్స్ చెప్పండి మాకు" అన్నాడు వంశీ నవ్వుతూ.

"కంగ్రాచ్యులేషన్స్!"

"పదండి, మా అమ్మతో కూడా చెబుదాం" వంశీ లేచాడు.

"అక్కర్లేదురా! ఆత్రం పట్టలేక నేనూ వచ్చేశాను" వస్తూనే అంది కల్యాణి.

"అమ్మా! ఇదుగో నీ తమలపాకూ, మొగలిరేకూ..." నవ్వుతూ అన్నాడు వంశీ.

నీహారికకు అర్థం కాక చూసింది.

"మా అమ్మ మిమ్మల్ని వర్ణించింది లెండి."

"నీ మొహం. మీరేమిటి, మీరూ...!" అంటూ కల్యాణి, నీహారిక భుజం మీద చెయ్యేసింది, "నీకిష్టమేనా అమ్మా?" అంటూ.

నీహారిక, కల్యాణి పాదాలకు నమస్కరించింది.

వంశీ కూడా తల్లిపాదాలకు నమస్కరించాడు.

"శుభం!" ఆశీర్వదించింది కల్యాణి.

**(అయిపోయింది)**